క్లుప్తంగా

ఘనంగా సుదర్శన హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 4వ డివిజన్ యూపీహెచ్ కాలనీలోని శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం సుదర్శనహోమం, పూజలు నిర్వహించారు. కాగా, ఆదివారం పూర్ణాహుతి, అన్నదానం ఉంటుందని కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మేకల వీరన్న, గుగులోత్ మణికంఠ తెలిపారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డితో పాటు ఆలయ కమిటీ బాధ్యులు జెల్లి కొండలరావు, పురం తిరపతయ్య, బొల్లి కొమరయ్య, సత్యం, సుబ్బాచారి, గణేష్, సూర్యం, మల్సూర్, వీరబాబు, అంజయ్య, చంద్రయ్య, వెంకన్న, వీరయ్య, విజయ, సాలమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



గుప్తా దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: రిటైర్డ్ ఉపాధ్యాయుడిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతంలో నివాసముంటున్న విశ్రాంతి పీఈటీ కేబీవీఎస్.గుప్తాను నేలకొండపల్లి పాఠశాల 1986–87 బ్యాచ్ విద్యార్థులు శనివారం సన్మానించారు. పూర్వ విద్యార్థులు వేల్పుల శ్రీనివాసరావు, కట్టికోల నాగార్జున, వెక్కిరాల శ్రీనివాసరావు, మహమ్మద్ జావిద్, మల్లెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖానాపురం 11కేవీ ఫీడర్ విద్యుత్ లైన్ల నిర్వహణ దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ అశోక్ తెలిపారు. ఉదయం 9నుండి 12గంటల వరకు ఖానాపురం మొత్తం సరఫరా ఉండదని పేర్కొన్నారు.

యువకుడిపై దాడి

ఖమ్మంరూరల్: మండలంలోని తీర్థాలకు చెందిన భూక్యా రాంబాబుపై అదే గ్రామానికి చెందిన బానోత్ భద్రు మరికొందరితో కలిసి కర్రలు, రాడ్లతో శనివారం దాడి చేశాడు. రాంబాబు తన స్నేహితుడితో ద్విచక్రవాహనంపై గుండాల తండా వెళ్లి వస్తుండగా కాపుకాసిన భద్రు తన అనుచరులతో కలిసి చితకబాదాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

పోలీసుస్టేషన్‌కు చేరిన ప్రశ్నపత్రాలు

నేలకొండపల్లి: వచ్చే నెల 3నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు శనివారం నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. మూడు పరీక్ష కేంద్రాల్లో 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈమేరకు ప్రశ్నాపత్రాలను డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ల ఆధ్వర్యాన పోలీస్‌స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	40	తోటకూర	2
దొండ	26		10
పొట్లకాయ	30	గోంగూర	3
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	30	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	16	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		20
చామగడ్డ	20	పుదీన	1
క్యారెట్	52		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	జాన్ విక్ : చాప్టర్ 4
ఆదిత్య	కబ్జా
శ్రీనివాస	దాస్ కా దమ్కీ
సుందర్	రంగమార్తాండ

- ఖమ్మంవ్యవసాయం

భక్తి భోజనం..

ప్రతీ సోమవారం ఓ ఆలయంలో అందించే భోజనం.. కొంతమంది భక్తులకు భక్తి భోజనం అయితే కడుపుకాలే మరికొందరికి భుక్తి భోజనం అవుతుంది. దేవాలయ కమిటీ సభ్యులకు వచ్చిన అన్నదానం ఆలోచన.. ప్రతీ వారం వెయ్యి మందికి కడుపులు నింపుతోంది. దాతల సాయంతో గత నవంబర్ నుంచి అమలు చేస్తున్నారు. ప్రతి నెలా ఆర్థిక సాయమందించిన వారి జాబితాను దేవాలయ ప్రాంగణంలో ప్రచురిస్తున్నారు. ఇటువంటి విశేష స్పందన లభిస్తున్న శివాలయం నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులో ఉంది. ఈ ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమంపై 'సాక్షి'ప్రత్యేక కథనం

సండే స్పెషల్



కైకొండాయిగూడెం క్రాస్‌లోని శివాలయం వద్ద భోజనం చేస్తున్న భక్తులు

నిరుపేదల కడుపు నింపే శివాలయం

- ప్రతీ సోమవారం వెయ్యి మందికి అన్నదానం
- 250 మందికి పైగా దాతల చేయూతతో అమలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీవిశాలక్ష్మి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి శివాలయంలో ప్రతీ సోమవారం మధ్యాహ్నం పూజలు అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నారు. గత రెండేళ్ల క్రితమే ఆలయ నిర్మాణం పూర్తి చేసుకోగా.. భక్తులకు నిత్యాన్నదానం చేయాలని దేవాలయ చైర్మన్ కార్పొరేటర్ నాగండ్లకోటి ఆధ్వర్యాన కమిటీ సభ్యులు నిర్ణయించారు. ప్రతి నెలా 4 లేదా 5 సోమవారాలు భక్తులకు అన్నదానం కార్యక్రమం అమలు చేస్తున్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

దాతల చొరవతో..

గత నవంబర్ కార్తీక మాసంలో.. ప్రతీ సోమవారం అన్నదాన కార్యక్రమం చేపట్టాలని ఆలయ కమిటీ వారు నిర్ణయించారు. ఇందుకు 250 మంది భక్తులు ప్రతి నెలా తమవంతుగా రూ. 500 చొప్పున అందిస్తున్నారు. సాయమందించిన దాతల పేర్లను దేవాలయ ప్రాంగణంలోని అన్నదానం మండపం ఎదురుగా బోర్డులో ప్రచురించారు. మొదట్లో అన్నదానానికి మూడు, నాలుగు వందల మంది భక్తులు మాత్రమే వచ్చేవారు కానీ నేడు వెయ్యి మంది వరకు వస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయ ప్రాంతంలో అత్యధికంగా గ్రానైట్ పరిశ్రమలు ఉండటంతో రోజువారి కూలీ పనులకు వచ్చే అనేక మంది కార్మికులే కాక మహిళలు, విద్యార్థులు సైతం భోజనానికి క్యూ కడుతున్నారు. ఈ భోజనంలో పప్పుతో పాటు ఒక కూర, సాంబారు, మజ్జిగ తదితర రకాలతో అన్నదానం చేస్తుండడంతో భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.



కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శివాలయం

ఆలోచనను అమలు చేస్తున్నాం..



దేవాలయం పూర్తయిన నాటి నుంచి అన్నదాన కార్యక్రమం చేపడుతున్నాం. ప్రతి నెలా 250 మంది వరకు భక్తులు రూ.500 చొప్పున ఆర్థిక సాయమందిస్తారు. దీంతో భక్తులకు అన్నదానంతో పాటు మరిన్ని సేవలు అందించేలా కృషి చేస్తాం.

- నాగండ్ల కోటి, దేవాలయ అధ్యక్షుడు, 6వ డివిజన్ కార్పొరేటర్

ఎంతో ఆనందంగా ఉంది..



దేవాలయంలో ప్రతీ సోమవారం అందించే అన్నదానంలో వడ్డించేందుకు నాకు అవకాశం ఉన్న ప్రతీసారి వెళ్తా. వందలాది మంది పేదలు తృప్తిగా భోజనం చేయడాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఇలా సేవ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది.

- డి.స్వాతి, భక్తురాలు

భోజనాలు బాగున్నాయి..

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే అన్నదానం కార్యక్రమానికి పనుల్లో ఉంటే కచ్చితంగా వచ్చి భోజనం చేస్తాను. పెళ్లి భోజన తరహాలోనే మంచి రుచికరమైన భోజనం అందిస్తున్నారు. నా వంతుగా సాయం చేయడంలో ముందుంటా.

- సర్దార్, కార్మికుడు

ఎస్‌బీఐటీలో ఆయుర్వేద వైద్యశిబిరం



రామారావును సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో శనివారం ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పాములపర్తి రామారావు పాల్గొని ఆయుర్వేద వైద్యం ప్రాధాన్యతను వివరించి అధ్యాపకులు, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎస్.మధుసూదన్ పాల్గొనగా, రామారావును కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యాన సన్మానించారు. తహసీల్దార్ శైలజ, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రితో పాటు శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ జి.సుభాష్‌చందర్, జె.రవీంద్రబాబు, డాక్టర్ జి.రాజ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లీడర్‌షిప్ సెంటర్‌కు 'డేర్' విద్యార్థులు



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురం డేర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యాన కల్చరల్ లీడర్‌షిప్ సెంటర్‌కు ఎంపికయ్యారు. వరంగల్‌లో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు సత్తా చాటి లీడర్‌షిప్ సెంటర్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ దరిపల్లి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల కోఆర్డినేటర్ లాలు తదితరులు అభినందించారు. కాగా, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు సాధించేలా విద్యార్థులకు ఈనెల 27నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్‌కుమార్ ఓ ప్రకటనలోతెలిపారు.

'పాలేరులో నిర్ణయాత్మక శక్తిగా సీపీఐ'

ఖమ్మం మయూరిసెంటర్: పాలేరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో సీపీఐ నిర్ణయాత్మక శక్తిగా ఉంటుందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. ఖమ్మంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో భాగం మాట్లాడుతూ డబ్బే ప్రధానం అనుకుంటే రాజకీయాల్లో భంగపాటు తప్పదని, డబ్బున్న ప్రతీ ఒక్కరూ ప్రజాప్రతినిధులు కాలేరని తెలిపారు. ఏదో ఒక రూపంలో డబ్బు సంపాదించి ఆ డబ్బుతోనే మేము అన్నీ సాధిస్తామని కొంతమంది భ్రమ పడుతున్నారని చెప్పారు. కాగా, తాము ప్రజా సమస్యలపై పోరాడుతూనే బీజేపీని నిలువరించేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కమ్యూనిస్టు పార్టీ ఓట్లతోనే ఎన్నికై ఇప్పుడు అసందర్భ వ్యాఖ్యలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీరా రామ్మూర్తి, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, కమలాకర్, బత్తుల రాధాకృష్ణ, నర్సింహ, బానోత్ రాంకోటి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులపై విమర్శలు గర్హనీయం

ఖమ్మంమయూరిసెంటర్: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం గర్హనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లతోనే గెలిచిన ఆయన ఇప్పుడు కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాగా, ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మరో ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు బీజేపీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ కలిసి చేస్తున్న పోరాటానికి ఆటంకంగా మారుతాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లికి చెందిన బీమాల ఉపేందర్(25), మరో వ్యక్తి శనివారం బైక్‌పై గ్రామ ప్రధాన రహదారి మీదుగా వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి కింద పడ్డారు. ఈ ఘటనలో వెనక కూర్చున్న ఉపేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

విద్యార్థి మిస్సింగ్ కేసు..

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండకు చెందిన విద్యార్థిని కానరాకుండా పోయిందని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఎక్కడా ఆచూకీ లేకపోవడంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: స్వర మాధురి కల్చరల్ యూనిట్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు కల్చరల్ యూనిట్ జిల్లా అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు తెలిపారు. ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం ఐదు గంటలకు మొదలయ్యే కార్యక్రమంలో ఘంటసాల, బాలసుబ్రహ్మం, ఎన్టీఆర్ చిత్రాల్లోని పాటలను గాయకులు ఆలపిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఆకుల గణపతిరాజు, కె.జనార్దన్‌రావు, పిన్నెల్లి యాదగిరి, వీ.వీ.రెడ్డి, జాఫర్, ప్రకాష్, మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం జీపీకి అవార్డు



సర్పంచ్ కార్యదర్శిని సన్మానిస్తున్న మంత్రి పువ్వాడ తదితరులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం గ్రామపంచాయతీకి కేంద్రప్రభుత్వం అవార్డు ప్రకటించింది. జిల్లా స్థాయి సామాజిక భద్రతా విభాగంలో తృతీయ స్థానం దక్కగా, శనివారం సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సునీతకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఖమ్మంలో అవార్డు అందజేసి సన్మానించారు.

కొనసాగుతున్న 'ఇంటింటికీ టీడీపీ'



సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం కొనసాగుతోంది. ఈమేరకు శనివారం 18వ డివిజన్‌లో నాయకులు ఇంటింటికీ వెళ్లి టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో సభ్యత్వాలు నమోదు చేయించారు. పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కూరపాటి వెంకటేశ్వర్లు, నాయకులు వడ్డెం విజయ్, రేపాల సీతారామయ్య, గుత్తా సీతయ్య, గుండపిన్ని నాగేశ్వరావు, గుడిపూడి నాగేశ్వరావు పాల్గొన్నారు .

మళ్లీ విజయం మనదే...

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

రఘునాథపాలెం: బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని.. ఈవిషయంలో కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రఘునాథపాలెంలో శనివారం ఏర్పాటుచేసిన మండల స్థాయి ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గ్రామ నాయకుల్లో విబేధాలు ఉంటే కూర్చుని మాట్లాడుకుంటూ కలిసి పని చేయాలన్నారు. మండలానికి ఎమ్మెల్యే కోటా నిధులు భారీ మొత్తంలో కేటాయించి చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వెనకబడతామని అని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉంటూ, ప్రభుత్వం చేపట్టిన ప్రతీ పథకాన్ని వివరించాలని సూచించారు. పార్టీ పటిష్టం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండి, రాజకీయంగా భరోసా కల్పించడానికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేసే తప్పుడు విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పువ్వాడ సూచించారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం బీజేపీ నియంతృత్వం, అణచివేతకు నిదర్శనమని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులపై బీజేపీ ఉక్కుపాదం మోపుతోందని ఆరోపించారు. బీజేపీ తీరును వ్యతిరేకించడంతో సీఎం కేసీఆర్ కుమారై ఎమ్మెల్సీ కవితను కూడా కేసులో ఇరికించారని తెలిపారు. ఈసమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, ఎంపీపీ భూక్యా గౌరి, జెడ్పీటీసీ ప్రియాంకతో పాటు భూక్యా లక్ష్మణ్‌నాయక్, అఫ్జల్, మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వరరావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, గుత్తా రవి, గుడిపుడి శారద, రామారావు, నీలిమ, రమేష్, మాధవి, శ్యాం, మెంటం రామారావు, పొట్టపల్లి రాజా, కుతుంబాక నరేష్, నున్నా శ్రీను, మందడపు సుధాకర్, తాతా రఘురాం, గుడిపుడి రామారావు, మాధంశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఖమ్మంఅర్బన్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకే 'వాడవాడకు పువ్వాడ' పేరిట కాలనీల్లో పర్యటిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లో శనివారం ఉదయం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు చెప్పిన సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఈఈలు కృష్ణలాల్, రంజిత్, డీఈ ధరణి, విద్యుత్ ఏడీఈ రమేష్, తహసీల్దార్ శైలజ, నాయకులు పగడాల నాగరాజు, దేవభక్తుని కిషోర్‌బాబు, అంజిరెడ్డి, కన్నం ప్రసన్నకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్థల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి/కూసుమంచి: నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో జీఓ 58, 59 ద్వారా మంజూరైన ఇండ్ల స్థలాల పట్టాలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పట్టాలతో పాటు 56 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ చైర్మన్ శాంత, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఎంపీఓ శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కూసుమంచి మండలం గోరీలపాడుతండాకు చెందిన బానోత్ కోబల్ సింగ్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందగా ఆయన భార్య పేరిట మంజూరైన రూ.5లక్షల బీమా పరిహారం చెక్కును ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అందజేశారు. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఏడీఈ కోక్యానాయక్, ఏఈ వెంకన్న, నాయకులు చాట్ల పరుశురాం పాల్గొన్నారు.

చిరు ధాన్యాల ఆవశ్యకతపై అవగాహన



కూసుమంచి : చిరుధాన్యాల ప్రదర్శనలో అంగన్‌వాడీలు



నయాబజార్ హైస్కూల్‌లో..

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని గాంధీనగర్, నయాబజార్ హైస్కూళ్లలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం చిరు ధాన్యాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ తోట ఉమారాణి, సీడీపీఓ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సత్యవతి, సత్యశీల హెచ్‌ఎం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని మల్లేపల్లి, గడ్డికుంటతండా అంగన్‌వాడీ సెంటర్లలో లబ్ధిదారులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించగా మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న తదితరులు మాట్లాడారు. అనంతరం వారికి ప్లేట్లు, గ్లాసులు పంపిణీచేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, టీచర్లు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం క్లస్టర్ స్థాయి పోషణ పక్షోత్సవాలను ఈశ్వరమాధారంలో నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహారాన్ని తయారుచేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ఉమ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి



వసతిగృహంలో నిద్రించిన డీడీ

ఖమ్మంమయూరిసెంటర్: పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ సూచించారు. ఖమ్మంలోని ఎస్సీ బాలుర 'ఏ' వసతిగృహాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధం కావాల్సిన తీరుపై పలు సూచనలు చేశారు. అనంతరం డీడీ, వసతిగృహ సంక్షేమ అధికారి ఎస్.వెంకటరెడ్డి విద్యార్థులతో కలిసి నిద్రించారు.

ఘనంగా రెజొనెన్స్ ఇన్ఫో వార్షికోత్సవం



వేడుకలను ప్రారంభిస్తున్న మేయర్ నీరజ, పక్కన డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, నీలిమ



మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఇష్టంతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. సమయాన్ని వృథా చేయొద్దని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మంచి స్థాయికి చేరడం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. పాఠశాల డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ.. ప్రతీ విద్యార్థి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.